# నేటి సావిత్రి

ఎ. అన్నపూర్ణ

డాక్టర్ రాజారావ్‌గారు ఫోన్ చేసి రిజల్ట్ చెప్పినప్పటి నుంచీ సుదర్శనం మనసు, చిన్నా భిన్నమై పోయింది.

అందుకు కారణం, తాను అతి త్వరలో ఈ లోకాన్ని వదిలి పోవలసి వస్తుందన్న 'మరణ శాసనం' తెలియచెప్పినందుకు కాదు!

తాను మరణించిన మరుక్షణం, సావిత్రి ఏమైపోతుందో అన్న దిగులు అతగాణ్ణి తినేస్తోంది.

ఈ విషయాన్ని సావిత్రితో చెప్పదల్చుకోలేదు. ఎందుకంటే... అమితంగా, ప్రాణప్రదంగా చూసుకునే తన సుదర్శనం, అతి తొందరలో, తనను విడిచి పైలోకాలకు ప్రయాణమవుతున్నాడన్న నిజం తెలిస్తే ఆమె తనకంటే ముందుగా విరక్తితో బెంగతో కృంగి కృశించి పోతుందన్న భయంతో!




"అయ్యో సావిత్రీ! నువ్వెంత మంచి దానివి? నా వాళ్ళందర్నీ నీ వాళ్ళుగా ఆదరించావ్? ప్రేమించావ్. కష్టాల్లో ఆదుకుంటున్నావు. మనం ప్రేమించుకుని, పెళ్ళి చేసుకున్నందుకు, మా అమ్మా, నాన్న మాతో నీకు సంబంధం లేదని చీదరించుకున్నా పట్టించుకోలేదు.

నీ బాధ్యతను సక్రమంగా నెరవేర్చిన




"కళ్ల నీళ్లు" ఎప్పుడు కారతాయి?

"బాకీ" యిచ్చేస్తున్నప్పుడు!

* * *

"పురపాలక సంఘాలు" దేనికి?

"పన్నులు" పెంచడానికి!

* * *

ప్రతి భర్తా తనలో తాను ఎప్పుడు నవ్వుకుంటాడు?

"నేను చీర కట్టుకోవాలి. కాస్త బయటకు నడుస్తారా!" శ్రీమతి అన్నప్పుడు!

* * *

కళ్ల ముందు నరకం ఎప్పుడు కనబడుతుంది?

"ఫైవ్‌స్టార్ హోటల్ బిల్లు" అందుకోగానే

* * *

సినీ హీరోల ప్రత్యేకత?

"మాట" ఎరువు - "పాట" ఎరువు - "స్టంటు"ఎరువు

* * *

"చంటి బిడ్డ"కి "జోలపాట" దేనికి?

శ్రీవారికి "లైన్ క్లియర్" చేయడానికి!

* * *

"చచ్చేవాడు" ఎప్పుడు లేచి వస్తాడు?

"యిచ్చేవాడు" వున్నప్పుడు!

* * *

"టిక్కెట్ల ధర" పైసల్లో వుంటే...?

చిల్లర రాయుళ్ల "జేబు"కు "శాంతి" లభిస్తుంది!

* * *

"వార్షికోత్సవాలు" దేనికి?

"పబ్లిసిటీ"కి!

* * *

ఆంధ్రుల "నైజం"?

"కృషి" చారెడు - "ఆర్భాటం" బారెడు

* * *

"వద్దు బావా తప్పు"! చిత్రం తర్వాత వచ్చే చిత్రం?

"వచ్చేయ్ - బావా- పర్వాలేదు!"

*

దేవతవు. ఈ నిజాన్ని గ్రహించిన వాళ్లు, నిన్ను ఆదరించినందుకు పొంగిపోయావు.

నిన్ను దేవతగా కాదు, అంతకంటే ఎక్కువగా, నా మనసులో గుడి కట్టి పూజించాను సావిత్రీ!

మా నాన్న ఆరోగ్యం బాగా లేదు. ఆపరేషన్ చేయించాలని దీనంగా అమ్మ ఉత్తరం రాస్తే పదివేలు పంపావు.

అమ్మకి తీర్థ యాత్రలు చేయాలని కోరిక కలిగి, పంపించమంటూ వేడుకుంటే వెళ్ళి రమ్మని అయిదువేలు ఇచ్చావు.

అంతేనా, చెల్లి పెళ్ళికి, తమ్ముడి ఫారిన్ చదువుకి డబ్బు చాలక అవస్థ పడుతుంటే, నాకు ధైర్యం చెప్పి నీ పుట్టింటి వారిచ్చిన నగలను బ్యాంక్‌లో తాకట్టు పెట్టి, డబ్బు సర్దుబాటు చేశావు.

"ఏ భార్య ఇలా సహాయపడుతుంది? నువ్వు మా అదృష్టం కొద్దీ దొరికావు గాని!"

అసలు, మన పెళ్ళి జరగటం తలుచుకుంటేనే నాకు చాలా వింతగా అనిపిస్తుంది.

మనం ఉద్యోగం చేసే ఆఫీస్‌కి, విశాఖ నుంచి నువ్వు, ట్రాన్స్‌ఫర్ మీద, ఈ హైదరాబాద్ రావడం, కేవలం కాకతాళీయం 'కాదు'.

నాకోసమే వచ్చి వుంటావు. నాకు నమ్మకంగా తెలుసు! బరువు, బాధ్యతలు పంచుకోవలసి వుంటుందని తెలిసి కూడా నన్ను కోరి వరించావు. అందుకు నేను నీకు ఎలా కృతజ్ఞతలు తెలుపుకోగలను?

"నీ పాదాలు రోజూ కడిగి, పూలతో పూజించనా?" అని నేను అన్నప్పుడు "ప్రేమించిన వాళ్ళను పూజిస్తారా ఎవరైనా? అలా అయితే మనిద్దరి మధ్యా సంబంధాన్ని దేవుడు, భక్తురాలుగా చూస్తారు కాని, భార్యా భర్త అర్థం మారిపోతుంది" అన్నావు.

ఎన్ని చెప్పు! నీ పట్ల నాకు కృతజ్ఞతా, పూజ్యభావం మాసిపోదు. నా అంతట నీదరికి చేరడానికి, నాకేదో సంకోచంగా అనిపించేది. దేవతను మలినం చేస్తున్నాననిపించేది. ఇంకా... ఏదో.... భక్తి భావన. ఇల్లు కట్టుకోవాలని ప్లాన్ చేశావు. ఒకే ఒక బేబిని కనాలని, అదీ పాప అయి తీరాలని, నీ కోరిక. అది తీర్చడం నా కర్తవ్యం. నీ సేవకుడిగా, నీ మాట జవదాటిరాదనే నా ఆకాంక్ష!

నీ మాట ఏదైనా శిరసావహిస్తాను సావీ!

ముందు ఇల్లు కట్టుకుందాం!

ఆ తర్వాత పాపకోసం ప్లాన్ చేద్దాం సరేనా? అని నన్ను ఒప్పించావు.

నీమాట జవదాటుతానా? ఎన్నటికీ అలా జరగదు. అంతా నీ ఇష్టమే!

సావిత్రీ! ఆఫీసు నుంచి ఇంటికి వచ్చి, ఎప్పుడు వంట చేసిందో, గమనించనే లేదు ఆలోచనల్లో పడిన సుదర్శనం.

టైమ్ చూస్తే ఎనిమిది గంటలు.

"ఏమిటోయ్ సుద్దూ! భోజనానికి రా. రోజా

ఈ పాటికి, ఆకలంటూ, నానా హంగామా చేసేవాడివి! ఏం చేస్తున్నావ్?"

కిచెన్‌లోంచి పిలిచింది సావిత్రి.

సుదర్శనం, చేతిలో మెడికల్ రిపోర్ట్స్ అన్నీ, ఆదరాబాదరా, బీరువాలో కుక్కాడు, సావిత్రి పిలుపు విని.

"ఏం లేదు! ఏవో ఆఫీస్ కాగితాలు చూస్తూ నువ్వు రావడం, గమనించలేదు. సారీ! సావిత్రీ!"

నీరసంగా జవాబిచ్చాడు సుదర్శనం.

భోజనం కూడా సరిగా చేయలేదు.

"ఏమిటి సుద్దూ! నీ కిష్టమైన వంటకాలు చేశాను? అయినా చేదు కాకర కాయ కూర తింటున్నట్లు అలా పెట్టావ్ ముఖం?"

"అదేమీ కాదు సావిత్రీ! నీ వంటకి పేరు పెట్టగలనా? వర్క్ ఎక్కువగా వుండి, కొంచెం అలసట అనిపించింది. అంతకంటే ఏం లేదోయ్!" గబగబా పెరుగన్నం తినేసి లేచిపోయాడు.

సావిత్రి కూడా మరింక తరచి తరచి అడగలేదు. అతని మూడ్ బాగోలేదు కదాని!

సాధ్యమైనంత వరకూ సావిత్రికి అనుమానం రాకుండా మేనేజ్ చేస్తున్నాడు.

సంతోషాన్ని నటిస్తున్నాడు.

అతనికి త్వరలో తమ పెళ్ళి రోజు రాబోతోందని గుర్తు వచ్చింది.

పెళ్ళి అయ్యాక సావిత్రికి తన చేత్తో ఒక్క మంచి నగ కాని, చీరగాని కొనలేదు. ఈ సారి యానివర్శరీకి తప్పకుండా, ఆ రెండూ ప్రెజెంట్ చేయాలి.

ఒక్కరోజు వృధా కానీకుండా, సుఖంగా సంతోషంగా గడపాలి ఇద్దరూ.

## తప్పు చెయ్యలేదు

నేను సినిమాల్లోకి వచ్చి తప్పు చెయ్యలేదు అంటోంది యుక్తాముఖి. 'మంచి స్టోరీ, డైరక్టర్ కోసం ఎదురుచూస్తున్నాను. భవిష్యత్తులో నేను కూడా స్టోరీస్ రాయడమేకాకుండా సినిమాలకు దర్శకత్వం వహిస్తాను' అని చెబుతోంది. ఇంతకీ ఈ సోదంతా ఎందుకంటే యుక్తాముఖి ఐరన్‌లెగ్ అని అందరూ అంటున్నారు కదా. అందుకే 'ప్రేక్షకులు ఒక్కసారి నన్ను స్క్రీన్ మీద చూసారంటే మళ్ళీ మళ్ళీ చూడాలనుకుంటారు' అని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతోంది ఈ అందాలభామ.



పెళ్ళి రోజునే గృహప్రవేశం జరిగేలా ప్లాన్ చేయాలి. కొత్త ఇల్లు, ఎంత త్వరగా పూర్తి చేస్తాడో, కంట్రాక్టర్ దగ్గిరకెళ్ళి మాట్లాడి రావాలి.

సుదర్శనం ఆలోచనలు జెట్ వేగంతో ప్రయాణం చేస్తున్నాయి. మనసులో మాట దాచుకోవచ్చు కాని, మనిషిలో శారీరకంగా వచ్చే మార్పును దాచలేరు.

సుదర్శనంలో మార్పు గ్రహించింది సావిత్రి.

ముద్దుగా సుద్దూ, అని పిలవటం అలవాటు ఆమెకి. ఇప్పుడతని వాలకం సరసాలకి, సరదాలకి తగినట్టు లేదు.

"సుదర్శనం నువ్వేదో దాస్తున్నావ్! బాగా వీక్ అయిపోయావు. ఓ సారి డాక్టర్ దగ్గిరకు వెడదాం పద!"

ఓ రోజు పట్టు పట్టింది సావిత్రి.

"అవును నిజం సావిత్రీ! డాక్టర్ దగ్గర చెకప్‌కి వెళ్ళాను. మందులు రాసిస్తే, వాడుతున్నాను. నువ్వనవసరంగా వర్రీ కాకు. నాకేం పర్వాలేదు!"

అన్నాడు సుదర్శనం మాట తప్పించి.

చిన్న పిల్లాడు కాదు! పదే పదే చెప్పి విసిగించడం దేనికి! అనుకుని సావిత్రి కూడా మరి మాట్లాడకుండా వూరుకుంది.

వూపిరి సలపకుండా ఏదో రకంగా అక్కడికీ, ఇక్కడికీ అంటూ సావిత్రితో తెగ తిరుగుతున్నాడు సుదర్శనం.

"రెండు నెలల నుంచీ ఒక్కలా, ఇల్లు పట్టకుండా తిరితే ఎలాగోయ్ సుద్దూ!"

పెళ్ళయిన ఇన్ని సంవత్సరాలకి, ఈ ముచ్చటేమిటి నీకు!" విసుక్కుంది సావిత్రి.

"అదేవన్నా రూలూ! పెళ్లయిన ఇంత కాలమే జల్సాగా గడపాలనీ?" అవకాశం వున్నంత వరకూ, ఎంజాయ్ చేయడమే" అన్నాడు , ఆమె మాట కొట్టిపారేసి.

డాక్టర్ గారు మరీ మరీ చెప్పారు. సుదర్శనం నువ్వింక ఆఫీస్‌కి శెలవు పెట్టి ఇంట్లోనే రెస్ట్ తీసుకోమని.


ఇంట్లో కూర్చుంటే సావిత్రికి అనుమానం వస్తుంది. మార్పు కనిపెట్టేస్తుంది. ఊళ్ళు తిరిగే వంక అయితే అనుమానించదని, సుదర్శనం ఆలోచన.

రాను రాను, వీక్‌నెస్ ఎక్కువై, తప్పక ఇంట్లోనే వుండసాగాడు. ఆశ్చర్యంగా. సావిత్రి అతడ్ని ఏమీ అడగలేదు.

ఓ రోజు ఆఫీస్ నుంచి వస్తూ కారులో మరో వ్యక్తితో పాటు ఇంటి దగ్గిర దిగింది.

ఇంట్లోకి రాగానే సుదర్శనాన్ని పిలిచి పరిచయం చేసింది. "సుదర్శనం ఈ రోజు ఒక వింత సంఘటన జరిగింది. మన ఆఫీస్‌కి కొత్తగా ఆఫీసర్ ఇతను.

బాస్ అందరికీ ఇంటర్డ్యూస్ చేస్తుంటే ఎవరో అనుకున్నాను. తీరా చూస్తే మా బంధువే!





## అలాంటి తప్పలు

సెక్సీగర్ల్ శిల్పాశెట్టి కెరీర్ అంతిమ దశకు చేరుకున్న తరుణంలో తన అందచందాలతో నిర్మాతలను, దర్శకులను పడగొట్టి సినిమా ఛాన్స్‌లు రాబట్టుకుంటున్న ఈ భామ తన చెల్లెలు షమితాశెట్టికి ఎలాంటి రోల్స్‌లో నటించాలో, ఇండస్ట్రీలో ఎలా మసులుకోవాలో నీతి బోధలు చేస్తోందట. నేను చేసిన తప్పు షమిత చెయ్యకుండా ఉండాలన్నదే నా కోరిక అంటోంది.

మధు ఇతని పేరు. నాకు బావ వరుస అవుతాడు. నాకెంత సర్‌ప్రైజ్ అనుకున్నావ్!

"అన్నట్టు ఇతనికి ఒక రూం, ఆఫీస్ దగ్గిరలో ఎక్కడా దొరకలేదట. కారుంది కదా! ఎటూ దూరంగా వుండాల్సి వచ్చినప్పుడు మా ఇంట్లోనే వుండవచ్చని ఒప్పించి తీసుకువచ్చాను" అంటూ మధుకి ఆ ఇంట్లో రూం చూపించింది. మర్నాడు అతను వచ్చి చేరాడు. రోజూ ఆఫీస్‌కి ఇద్దరూ కలిసి వెడుతున్నారు. చాలా వరకు అతను డిన్నర్ సావిత్రి ఇంట్లోనే, ఆమెతోనే కలిసి చేస్తాడు.

"సావిత్రీ! రేపు శెలవు పెట్టు. మనం బజారుకి వెళ్ళి నీకు మంచి చీర, నెక్లెస్ తీసుకుందాం" అన్నాడో రోజు సుదర్శనం.

"ఇప్పుడు రెండూ ఒకేసారి ఎందుకు? ఒకటొకటి కొందాంలే" అంది సావిత్రి వారిస్తూ...

కాని సుదర్శనం పట్టుబడితే తప్పనిసరిగా తీసుకుంది.

ఈ మధ్య సావిత్రిలో బాగా మార్పు వచ్చింది. అదేమిటో, మునుపటి కన్నా అందంగా కనిపిస్తోంది.

మధుతో గల గల నవ్వుతూ, తుళ్ళుతూ కబుర్లు చెబుతోంది. తనతో తగ్గించింది. తప్పని సరి అయితేనే మాట్లాడుతుంది.

సుదర్శనం మనసులో ఏ మూలనో అసూయ రగిలింది.

తర్వాత తనని తాను తిట్టుకున్నాడు. సావిత్రి తన గురించి బెంగ పడకూడదని కదా, తానెంతో ఓర్పుగా, సహనంతో వున్నాడు. అటువంటిది ఆమె సంతోషంగావుంటే ఎందుకు సహించలేక పోతున్నాడు?

మానవ నైజం! తనది అనే వస్తువు, మరొకరు స్వాధీనం చేసుకుంటారని భయమా? శాశ్వతం కాదని తెలిసీ తనకెందుకీ బాధ?

ఏదో రకంగా ఆమె సంతోషంగా వుండాలి అంతే! మధు రాక పుణ్యామాఅని అది సాధ్యపడింది అనుకుని తనను తాను సంబాళించుకున్నాడు. ఒక్క వారం రోజులు గడిపేస్తే చాలు! తన కోరిక తీరుతుంది. కొత్త ఇంటి గృహప్రవేశం. యానివర్సరీ పార్టీ, కలిపి ఇవ్వాలనే తన చిరకాల వాంఛ తీరుతుంది. ఆ తరువాత తనేమైపోయినా పర్వాలేదు!

ఎంత ధైర్యంగా వుందామనుకున్నా, సావిత్రికి దూరంగా ఈ లోకం నుంచే తప్పుకోవాలనే తనకే మాత్రం అనిపించడం లేదు. కాని తప్పదు....

తను లేకుండా సావిత్రి ఒంటరిగా జీవించగలదా? అయినా తనకి ఎందుకు? ఆమె జీవితం ఆమెది. తాను అనుభవించలేనిది ఆమెకూ దక్క కూడదని ఏముంది?

"రేపు నా బర్త్‌డే మధూ! నువ్వు శెలవు పెట్టు. మనం హ్యాపీగా గడుపుదాం!" మధుతో చెబుతోంది సావిత్రి. ముందు హాల్లోంచి మాటలు వినిపించాయి సుదర్శనానికి. రెండు రోజులుగా అతని పరిస్థితి ఏం బాగా లేదు. డాక్టర్ గారిని రమ్మని కబురు పెట్టింది సావిత్రి.

వచ్చి చూసి వెళ్ళాడాయన.

ఆ రోజు మరీ మగతలో వున్నాడు సుదర్శనం.

సావిత్రి రూంకి, సుదర్శనం రూం పక్కనే వుంది. హాల్లో గోడకున్న నిలువుటద్దం నుంచి, సావిత్రి పడగ్గది స్పష్టంగా కనిపిస్తుంది.

సుదర్శనానికి హఠాత్తుగా మెలకువ వచ్చింది. మెల్లగా లేచి, బైటకు రాబోయాడు. కాని నిలువుటద్దం గుండా సావిత్రి రూంలో మధు, సావిత్రి కనపడ్డారు. బెడ్ మీద కూర్చొని, అలాగే రెప్పవాల్చకుండా చూడసాగాడు.

సావిత్రి తనుకొన్న కంచి పట్టుచీర కట్టుకుంది. తాను కొన్న నెక్లెస్ పెట్టుకుంది. మధు సావిత్రిని చేతుల్లో చుట్టేసి గాఢంగా హత్తుకోవడం స్పష్టంగా కనిపించింది.

క్రమంగా ఆ దృశ్యంలో కన్నీళ్ళతో మసగబారి, అదృశ్యమై పోయింది. సుదర్శనం నిస్సత్తువగా బెడ్ మీదకు ఒరిగాడు.

సావిత్రికి, సుదర్శనం అనారోగ్యం గురించి మొదటే తెలుసుననీ, అందుకు సిద్ధపడే, పిల్లలు కలగకుండా జాగ్రత్త పడిందనీ, ఇంటిమీద తీసుకున్న లోన్ మొత్తం సుదర్శనానిదేనని, మధు అనుకోకుండా కలిసినందున సుదర్శనం స్థానాన్ని భర్తీ చేయగలిగాడనీ, సుదర్శనం ఒక్కడికే తెలియదు.

సరిగ్గా నెల రోజుల తర్వాత, మధుతో, కొత్త గృహప్రవేశం. అదే రోజు 'పెళ్ళి రోజు' పార్టీ జరిగింది.

అయితే సుదర్శనం కోరుకున్నట్టుగా కాదు.

సావిత్రి కోరుకున్నట్టు, మధుతో!

* * *

ఇదే విధి విలాసం అంటారా? సావిత్రిని నిందిస్తారా?

సావిత్రి పాత కాలం నాటి స్త్రీ కాదు.

అందుకే, సుదర్శనం అనారోగ్యం తెలుసుకున్నప్పటి నుంచీ, తనకు అనుకూలంగా అవకాశాన్ని అంది పుచ్చుకుంది.

"ఔను! ఆమె ఈనాటి సావిత్రి!"

## పవన్‌కు వదినగా శ్రీదేవి

పవన్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తూ నటిస్తున్న చిత్రం జానీలో అతనికి అన్నగా శ్రీకాంత్, వదినగా శ్రీదేవి నటిస్తున్నారట. శ్రీకాంత్ అభిమాన హీరోయిన్ శ్రీదేవిని అతనికి భార్యగా నటింపజెయ్యాలనే అల్లు అరవింద్ ప్రయత్నం ఫలించి శ్రీదేవి క్యారెక్టర్ యాక్ట్రెస్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తోంది. ఈ శ్రీదేవిని జనం ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

